క్లుప్తంగా

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

ధర్పల్లి: ధర్పల్లి మాజీ స ర్పంచ్ ఆర్మూర్ పెద్ద బా లరాజ్ బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మంచితనంతోనే ప్రజలు రెండుసార్లుగా సర్పంచ్‌గా అవకాశమిచ్చారు. ఆయన మృతి పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ప్రజలకు వాస్తవాలు తెలపాలి

ఖలీల్‌వాడి: అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న చర్చలో కేసీఆర్ స్పందించి అక్కడ జరిగిన జరిగిన లోపాలపై, ఇతర అంశాలపై నిజాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, శాసనసభ్యుల ప్రతినిధి బృందంతో కలిసి మేడిగడ్డ వెళ్లారని, ఈ బృందంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నదన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు

నిజామాబాద్‌అర్బన్: నారాయణ కళాశాలకు చెందిన విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ కుంట లక్ష్మారెడ్డి తెలిపారు. కళాశాలకు చెందిన మద్రి హర్ష 99.62 శాతం, లిఖిత్ 94.23శాతం, శివరాత్రి కీర్తన 91.63 శాతం, సుశ్రీగ 90, 78 శాతం సాధించినట్లు ఆయన తెలిపారు

సభలను జయప్రదం చేయండి

ఖలీల్‌వాడి: ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ పేర్కొన్నారు. బుధవారం కోటగల్లిలోని శ్రామికభవన్‌లో ఆయన మాట్లాడుతూ..సమ్మె సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయడానికి బీడీ కార్మికులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, నాయకులు కే.గంగాధర్, డి.కిరణ్ పాల్గొన్నారు.

కళాశాలపై చర్యలు తీసుకోండి

నిజామాబాద్‌అర్బన్: నగరంలో అనుమతి లేకుండా కొనసాగుతున్న ప్రయివేట్ కళాశాలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం పలు విద్యార్థి సంఘాల నేతలు జిల్లా ఇంటర్ అధికారి రఘురాజ్‌కు వినతి పత్రం ఇచ్చారు. నగరంలో నిర్మాణ దశలో ఉన్న బిల్డింగ్‌ను చూపిస్తూ అక్రమంగా అడ్మిషన్ చేస్తున్న ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎఫ్‌డీఎస్, ఎఐఎస్‌బీ, ఏఐఎఫ్‌బీ నాయకులు ఫిర్యాదు చేశారు.

కొనసాగుతున్న కుట్టుమిషన్ శిక్షణ

నిజామాబాద్ సిటీ: రామకృష్ణ సేవా సమితి, మాధవ స్మారక సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. నగరంలోని గంగాస్థాన్ ఫేస్–2 రామకృష్ణ ధ్యాన మందిరం, వివేకానంద ఆడిటోరియంలో గత నాలుగు రోజులుగా శిక్షణ తరగతులలో స్థానిక మహిళలు వివిధ కుట్లు నేర్చుకుంటున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్ తెలిపారు. మహిళలు ఈ ఉచిత శిక్షణ తరగతుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మద్దతు ధర అడిగితే లాఠీచార్జీలా?

మోపాల్(నిజామాబాద్‌రూరల్): పంట ఉత్పత్తులకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తేవాలని ఢిల్లీలో రైతులు ఉద్యమిస్తే ప్రధాని మోదీ వారిపై భాష్పవాయుగోళాలు, లాఠీఛార్జీ చేయడం, అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య ప్రశ్నించారు. బుధవారం మోపాల్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం లాఠీఛార్జీని చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నాయకులు అగ్గు ఎర్రన్న, అగ్గు చిన్నయ్య, బి నర్సయ్య, జి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ సంకల్పయాత్ర ముగింపు

నిజామాబాద్‌నాగారం: నగరంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర బుధవారం ముగిసింది. నగరంలోని నాందేవాడలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈ యాత్రకు సంబంధించిన నోడల్ అధికారి ధర్మనాయక్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా, సురక్ష బీమా యోజన ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఎల్‌డీఎస్ శ్రీనివాస్‌రావు, మెప్మా ప్రాజెక్టు అధికారి రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా 'నిశిత' స్పోర్ట్స్ డే

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): బర్ధిపూర్ శివారులోని అమృతాగార్డెన్స్‌లో బుధవారం నిశిత డిగ్రీ కాలేజ్ (అటానమస్) స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలేజ్ చైర్మన్ నిఖిల్, చీఫ్ ప్యాట్రన్ వినయ్, కో–ఆర్డినేటర్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. చైర్మన్ నిఖిల్ మాట్లాడుతూ.. 2024–25 నుంచి 'నిశిత ఇంటర్నేషనల్ స్కూల్'ను నర్సరీ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అతిథులతో కలిసి ఇంటర్నేషనల్ స్కూల్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. నిశిత కాలేజ్ డైరెక్టర్ ఓంషేక్, ప్రిన్సిపాల్ స్వప్న, నిశిత ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ కౌర్ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్లేశారు.. అంచులు మరిచారు!

- రోడ్లకు ఇరువైపులా మొరం పోయని కాంట్రాక్టరు
- దెబ్బతింటున్న రోడ్లు

మున్సిపల్ రిపోర్ట్



బీటీ రోడ్డుకు ఖాళీ ప్లాట్లలో ఉండే మట్టిని పోస్తున్న జేసీబీ

నిజామాబాద్‌నాగారం: నగరంలో రోడ్ల నిర్మాణ పనులు ఇష్టారాజ్యంగా చేపట్టారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండానే పనులు చేశారని స్థానికు లు ఆరోపిస్తున్నారు. నగరంలోని గంగాస్థాన్ కాలనీలో బీటీ రోడ్డు వేసి పక్కన మొరం వేయకుండా మామ అనిపించేశారు. ఖాళీ ప్లాట్లలో ఉన్న మట్టిని జేసీబీతో తవ్వుకుంటు రోడ్డుకు ఇరువైపులా వేశారు. ఆర్అండ్‌బీశాఖ ఆధ్వర్యంలో కాలనీల్లో తారు రోడ్లు వేశారు. అయి తే కాంట్రాక్టర్లు వారికి నచ్చినట్లు రోడ్లు వేసుకుంటూ వెళ్లిపోయారు. నిబంధనలు పాటించకుండానే రోడ్లు వేసేశారు. దీంతో రోడ్లు సైతం నెల రోజులకే దెబ్బతింటున్నాయి.

పర్యవేక్షణ లోపం

పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరించడం వల్లే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యాంగా రోడ్లు వేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కమీషన్‌లకు కక్కుర్తి పడకుండా రోడ్ల నిర్మాణంలో నిబంధనలు పాటించేలా చూస్తే రోడ్లు మరింత మన్నికగా ఉంటాయని స్థానికులు అంటున్నారు.





ఇరువైపులా మొరం పోయకుండా వదిలేసిన బీటీ రోడ్డు

కాంగ్రెస్‌లో చేరనున్న కార్పొరేటర్లు!

- బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు కార్పొరేటర్లు, ఆలయాల కమిటీ చైర్మన్లు

నిజామాబాద్‌నాగారం : రాష్ట్రంలో అధికార మార్పిడి జరగ్గానే.. నగరంలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ వైపు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే గురువారం హైదరాబాద్‌లో కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు కార్పొరేటర్లతో పాటు పలు ఆలయాల కమిటీ చైర్మన్లు, ఆరుగురు మాజీ కార్పొరేటర్లు బయలు దేరివెళ్తున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. వీరంతా నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవేణు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకోనున్నారు. ఇంతకాలం బీఆర్ఎస్‌లో భయపడుతూ పని చేశామని.. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా పనిచేసే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నలుగురు కార్పొరేటర్లు తిరిగి సొంతగూటికి వెళ్లిన విషయం విదితమే.

తగ్గుతున్న సంఖ్యా బలం

నగర కార్పొరేషన్ పాలక వర్గంలో మొత్తం 60 మంది కార్పొరేటర్లలో ఎంఐఎంకు 16 మంది, ఇద్దరు కాంగ్రెస్, ఒక్కరు ఇండిపెండెంట్, బీజేపీకి 28 మంది కార్పొరేటర్లు ఉండేవారు. బీఆర్ఎస్‌కు 13 మంది కార్పొరేటర్లు ఉండేవారు. తర్వాత బీజేపీలో నుంచి 10మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.

మనో ధైర్యం కోల్పోవద్దు

నిజామాబాద్‌అర్బన్: బధిర విద్యార్థులు తమ మనో ధైర్యాన్ని కోల్పోకుండా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సీఎంవో శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో, వి హియర్ సంస్థ సహకారంతో నిజామాబాద్, బోధన్ డివిజన్‌లలో విద్యను అభ్యసిస్తున్న బధిర విద్యార్థులకు నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఎంఈవో రామారావు, వి హియర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రోహన్, కుల్దీప్‌లు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సిబ్బంది

'గృహజ్యోతి' వివరాలు పక్కాగా నమోదు చేయాలి

ఇందల్వాయి: గృహజ్యోతి పథకానికి అర్హులైన లబ్ధిదారుల వివరాలను విద్యుత్ సిబ్బంది ఆన్‌లైన్లో పక్కాగా నమోదు చేయాలని ఎన్‌పీడీసీఎల్ జిల్లా ఎస్ఈ రవీందర్ సూచించారు. లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులు పాత విద్యుత్ బకాయిలు చెల్లించాలని సూచించారు. ఆయన వెంట ఏడీ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ దివ్య, సిబ్బంది తాజుద్దీన్, కపిల్ తదితరులున్నారు.



వినియోగదారులతో మాట్లాడుతున్న ఎస్ఈ

చేతుల్లో నొప్పులపై నిర్లక్ష్యం వద్దు



సుభాష్‌నగర్: మనిషి కాళ్లు, చేతుల్లో నొప్పులు వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వాస్క్యులర్ సర్జన్లను సంప్రదించాలని సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి సీనియర్ వాస్క్యులర్ వైద్యుడు ప్రభాకర్ సూచించారు. బుధవారం నగరంలోని డీ కేర్ ట్రైడ్ డయాగ్నోస్టిక్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుండె నుంచి కాలు, చేతులకు రక్తం సరఫరా నిలిచిపోయినప్పుడు నొప్పి వస్తుందని, రక్తం సరఫరా కాని భాగాల్లో నల్ల రంగులోకి మారిపోతుందని తెలిపారు. నరాల్లో రక్తం గడ్డ కట్టి నొప్పి కలుగుతుందని, వెంటనే శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుందన్నారు. నడిచినప్పుడు నొప్పి వస్తే నిర్లక్ష్యం చేయకుండా వాస్క్యులర్‌ను సంప్రదించాలని, అన్ని పరీక్షలు నిర్వహించి ప్రథమ దశలోనే వైద్యం అందితే త్వరగా నయమౌతుందన్నారు. లేకుంటే కాలు, చేతులు తొలగించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఎండోవాస్క్యులర్ సర్జన్ భవిన్ ఎల్ రామ్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంలో బదిలీలు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఇంజనీరింగ్ విభాగంలో భారీగా బదిలీలు జరిగాయి.ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి.

అధికారి డీఈఈ	ప్రస్తుతం స్థానం	బదిలీ అయిన మున్సిపాలిటీ
సుదర్శన్‌రెడ్డి	నిజామాబాద్	బోధన్
శివానందం	బోధన్	కామారెడ్డి
వాసుదేవ్‌రెడ్డి	కామారెడ్డి	నిజామాబాద్
లక్ష్మీనారాయణ	నిజామాబాద్	మెట్‌పల్లి
రాజ్‌కుమార్	మెట్‌పల్లి	నిజామాబాద్
సుబ్రహ్మణ్యం	ఎస్‌బీఆర్ఎస్ఆర్‌డీ	నిజామాబాద్

ఏఈఈల బదిలీలు ఇలా..

బి శంకర్	నిజామాబాద్	మెట్‌పల్లి
అరుణ్‌కుమార్	మెట్‌పల్లి	నిజామాబాద్
శివకృష్ణ	బోధన్	నిజామాబాద్
సయ్యద్ వాజీద్	నిజామాబాద్	జగిత్యాల్
అనిల్	జగిత్యాల్	నిజామాబాద్

కనుల పండువగా హరిహర కల్యాణ వేడుకలు



వేడుకలను జరిపిస్తున్న పండితులు



పడకల్‌లో కార్యక్రమానికి హాజరైన ఎంపీ అర్వింద్

డిచ్‌పల్లి: శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి గోవిందా.. గోవిందా.. శ్రీపార్వతీపరమేశ్వరా.. ఓంనమఃశివాయ.. హర హర మహదేవా.. అంటూ భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీహరిహర క్షేత్రంలో కల్యాణ వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. బర్ధిపూర్‌లో నాలుగు రోజులుగా కొనసాగుతున్న హరిహర ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం సాయంత్రం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కట్నకానుకలు సమర్పించారు. సాయంత్రం హరిహరుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

జక్రాన్‌పల్లి: పడకల్‌లో బుధవారం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ కమిటీ, ఆలయ కమిటీ సంయుక్తంగా రథోత్సవంతో పాటు అన్నదానం చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ అర్వింద్

నారాయణ్‌పేట్, పడకల్ గ్రామాల్లో నిర్వహించిన వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో ఎంపీ అరవింద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



శంకర్ భవన్ వెనుక వృథాగా ఉన్న కూరగాయల మార్కెట్‌లో షెడ్లు

కట్టారు.. వదిలేశారు

నగరంలోని శంకర్‌భవన్ స్కూల్ వెనక భాగాన నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కూరగాయల విక్రయాల కోసం రేకుల షెడ్డును నిర్మించారు. అయితే షెడ్డును వ్యాపారులు వినియోగించపోవడంతో నిరుపయోగంగా మారింది.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని ఆలయాలు, పాఠశాలల్లో బుధవారం వసంత పంచమి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పాఠశాలల్లో సరస్వతి అమ్మవారి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. ఆలయాల్లో పూజలు నిర్వహించారు. పాఠశాలల్లో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. – సాక్షి నెట్‌వర్క్



ధర్పల్లి ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి మాతకు పూజలు



సిరికొండ:కిడ్స్ పార్క్ పాఠశాలలో..



నగరంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సరస్వతి మాత వేషధారణలో చిన్నారి



కోలాటం ఆడుతూ..



నృత్యం చేస్తూ..

క్రీడా మైదానం కోసం ప్రత్యేక చొరవ చూపండి



నిజామాబాద్‌నాగారం: జిల్లాలో అంతర్జాతీయ గుర్తింపు కలిగిన క్రీడాకారులున్నా వారికి సరైన ప్రోత్సాహం లేక మరుగున పడుతున్నారని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడా మైదానం కోసం ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీ అర్వింద్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. నగరంలోని పాత కలెక్టర్ వద్ద గల క్రీడా మైదానాన్ని అలాగే ఉంచుతూ అదనంగా కూల్చిన పాత కలెక్టర్ భవన స్థలాన్ని జోడిస్తూ నాలుగు లైన్ల వాకర్ ట్రాక్‌తో పాటు సింథటిక్ గ్రౌండ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఉన్నారు.

అదనపు కలెక్టర్లకు ఎంప్లాయీస్ జేఏసీ సన్మానం



సుభాష్‌నగర్: జిల్లా అదనపు కలెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్, అంకిత్, డీఆర్‌డీవోగా బాధ్యతలు చేపట్టిన సాయాగౌడ్‌ను ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారిని శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి, స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, కో చైర్మన్ అమృత్‌కుమార్, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీజీవో జిల్లాకార్యదర్శి హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పుల్వామా అమరులకు నివాళులు

నిజామాబాద్ సిటీ: ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం పేరుతో యువత విదేశీ భావజాలం హడావిడిలో పడి తిరుగుతుంటే ఇందూరు నగరంలోని బ్లూమ్ ఈవెంట్స్ నిర్వాహకుడు కాముని శరత్ ఒక వినూత్నమైన ఆలోచనకి శ్రీకారం చుట్టాడు. పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులర్పించి అందరి మనసులు గెలుచుకున్నాడు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో ఉగ్రదాడిలో మరణించిన అమరుల సంస్మరణ దినంగా, అత్యంత బాధాకరమైన దినంగా భావిస్తూ అమరులైన వీర జవాన్ల చిత్రాలతో ఈ వినూత్నమైన ఆకృతిని రూపొందించాడు. దీనిని ఆర్మూర్ రోడ్డు గౌడ సంఘం ఎదురుగా ఆయన షాప్ ముందు ఈ ఆకృతిని ఏర్పాటు చేశాడు. దారిలో ప్రయాణిస్తున్న వారందరినీ ఈ ఆకృతి ఎంతో ఆకర్షించింది.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,200	వెండి (కిలో)	75,200
22 క్యారెట్స్	59,200		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
జెర్రిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	60	80
పుదీనా	25	50	చిక్కుడుకాయ	50	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

కొనసాగుతున్న స్వచ్ఛత వారోత్సవాలు

నిజామాబాద్ రూరల్: మండలంలో స్వచ్ఛత వారోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనం, డ్రైనేజీలను పంచాయతీ కార్మికులు శుభ్రపరిచారు. గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఈగల్ (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	రాజధాని ఫైల్స్ (తెలుగు) - 10.35, 1.40, 7.25, 10.35 యాత్ర-2 (తెలుగు) 4.40
స్క్రీన్-3	ఓయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 అంబాజీపేట మ్యారేజి బ్యాండు హనుమాన్ (తెలుగు) - 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	లాల్ సలామ్ (తెలుగు) - 12.00, 3.15, 9.45 హనుమాన్ (తెలుగు) - 6.30
స్క్రీన్-2	ఈగల్ (తెలుగు) - 12.20, 7.00 హనుమాన్ (హిందీ) - 3.40 ట్రూ లవర్ (తెలుగు) - 10.20
స్క్రీన్-3	తేరి బాతోమే (హిందీ) - 10.15 ట్రూ లవర్ (తెలుగు) - 4.20 యాత్ర-2 (తెలుగు) 1.25, 7.25, 10.20
స్క్రీన్-4	కెమెరామెన్ (తెలుగు) - 12.25, 6.45 తేరి బాతోమే (హిందీ) - 3.40, 6.50, 10.00
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	ఈగల్ (తెలుగు)
విజయ్	లాల్ సలామ్ (తెలుగు)- 11.15, 6.15 యాత్ర-2 (తెలుగు) - 2.15, 9.15

చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

నిజామాబాద్‌నాగారం: విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని ఎన్‌సీసీ తెలంగాణ బెటాలియన్ ఆఫీసర్ సుబేదార్ కర్రయ్య అన్నారు. బుధవారం విజయ్ హైస్కూల్‌లో నిర్వహించిన 26వ అంతర్గత క్రీడల ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విశిష్ట అతిథిగా ఐఈఎస్ ట్రేజరర్ సీహెచ్ లలితాదేవి మాట్లాడుతూ.. ఆటలకు తాత్కాలికంగా స్వస్తి చెప్పి వసంత పంచమి సందర్భంగా చదువుల తల్లి సరస్వతీదేవిని పూజించి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. బహుమతులు ప్రదానం చేశారు. అకడమిక్ డైరెక్టర్ టి.వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి.సుజాత, ప్రిన్సిపల్ విజేత పాల్గొన్నారు.

శివాజీ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

సుభాష్‌నగర్: ఫిబ్రవరి 19న జరిగే ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని శివాజీ మహరాజ్ సేవా సమితి అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు పాటిల్ కోరారు. ఈమేరకు బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం లక్ష్మణ్‌రావు పాటిల్ మాట్లాడుతూ.. శివాజీ లౌకిక పాలకుడు, అన్నివర్గాల ప్రజల క్షేమం కోరుకునే వాడని కొనియాడారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేశారని గుర్తుచేశారు.